# Eenadu

## గ్రూప్-2 ప్రిలిమ్స్ సిలబస్ వెల్లడి

**ఈనాడు, హైదరాబాద్:** గ్రూప్-2 ప్రిలిమ్స్ సిలబస్‌ను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. వర్తమాన అంశాల కింద ప్రాధాన్య అంతర్జాతీయ, జాతీయ రాజకీయాలు, కళలు, సాంస్కృతిక, క్రీడలు, పరిపాలన రంగాలపై ప్రశ్నలు ఇవ్వనున్నారు. భారత రాజ్యాంగ సమాఖ్య విధానం, ప్రాథమిక హక్కులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల న్యాయ వ్యవస్థ, స్థానిక ప్రభుత్వాలు, ఆదేశిక సూత్రాలు, ఎస్.సి., ఎస్.టి. ప్రాంతాల పరిపాలన తీరు వంటి అంశాలపై ప్రిలిమ్స్‌లో ప్రశ్నలు రానున్నాయి. భారత ఆర్థికాభివృద్ధి, భారతదేశ మధ్యయుగం, స్వాతంత్ర్యానికి ముందు భారత ఆర్థిక వ్యవస్థ, స్వాతంత్ర్యం అనంతరం వివిధ రంగాల్లో చోటు చేసుకున్న పరిణామాలు, హరిత విప్లవం ప్రాధాన్యం, జనాభా, ప్రాంతాల వారీగా ఆర్థిక వ్యత్యాసాల గురించి సిలబస్‌లో పేర్కొన్నారు. ఆ వివరాలు ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో ఉన్నాయి.